


CH. Natarajan
Head Assistant
Dist. Forum,
Vuda Building
V. Mangaram

శ్రీరస్తు

# శ్రీ భగవద్గీతామృత సారవళి



రచయిత :

శ్రీ బలివాడ ఇంద్ర మోహనరావు

లొలుగు, (శ్రీకాకుళం జిల్లా)

సర్వహక్కులు రచయితవి.

శ్రీకృష్ణా యదుభూషణా నరసఖా శృంగార రత్నాకరాః
గోపస్త్రీ పరివేష్టితా విజయతాం గోపాల చూడామణీం.

పరిత్రాణాయ సాధూనాం । వినాశాయ చదుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ । సంభవామి యుగే యుగే



ఈ పొత్తమెచట యుండిన
గోపాలకమూర్తి వచ్చి కోరిక లిచ్చున్
నేపాటిరైయెన నుడివిన
తాపస వంద్యుండు ముక్తి తప్పక నిచ్చున్

ఓం తత్ సత్

ఇట్లు, మీ శ్రేయోభిలాషి
బలివాడ ఇంద్ర మోహనరా
గ్రంథకర్త.



శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం ।
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్।
సర్వవిఘ్నోపశాంతయే

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః
ఇతి హృదయాయనమః
నచైనం క్లేదయం త్యాపో నశోపయతి మారుత
ఇతి శిరసేస్వాహాః
అచ్ఛేద్యోఽయ మదాహోఽయ మక్లేద్యోఽశోష్యమేవచ
ఇతి శిఖాయైవషట్
నిత్యస్సర్వగతః స్థాణురచలోఽయం సనాతన
ఇతి కవచాయహుం
పశ్యమే పార్థరూపాణి - శతశోథ సహస్రశః
ఇతి నేత్రత్రియాయ వౌషట్
నానా విధాని దివ్యాని నానావర్ణాకృతీనిచే
ఇతి అస్త్రాయఫట్

భూర్భువసు వరోమితి దిగ్బంధః

ఓం కృష్ణ ప్రీత్యర్థే గీతాపారాయణే జపేవా వినియోగః
ధ్యానం

యం బ్రహ్మవరుణేంద్ర రుద్రమరుతః స్తువ్యంతి
దివ్యైస్తనైః
ర్వేదైః సాంగపదక్రమోప నిషదైర్గాయంతి యం సమగాః
ధ్యానావస్థిత తద్గతేన మనసాపశ్యంతి యం యోగినో
యస్యాంతం నవిదుః సురాసురగణా దేవాయతస్మైనమః
అతఃపరం యథార్థం సంపూజ్య పారాయణాధికం
కార్యం.

శ్రీ కృష్ణార్జునాభ్యాయైనమః

అవిఘ్నమస్తు

# గీతామాహాత్మ్యం

భగవంతునిజూచి చలనము లేని భక్తి యెట్లు కలుగునని భూదేవి యడిగెను, శ్రీ విష్ణుమూర్తి చెప్పుచున్నాడు.

ప్రారబ్దము అనుభవించుచున్నను గీతలను పారాయణము చేయుటచేత మంకుడగును కమలములనీరంటనట్లు మహాపాపములంటవు. ఈ గీతల చదువు చోటుల యీ పుస్తకముండు చోట తీర్థములు సురలు ఋషులు యోగులు పన్నగులు గోపాల గోపికాదులు నారదుడు ఉదవుడు విష్ణుద్వారపాలకులు నేనును తప్పకయుందుము గీతలే నాయిల్లు ఇది బ్రహ్మవిద్య

చదువడులు యీ పుస్తకమంతయు చదివినను కొంత భాగము చదివినను ఫలితమును పొందుదురు. మహాపాపియైనను విష్ణునితో ఆనందము నొందెదరు జనకాదులు గీతల నాశ్రయించి మోక్షము నొందుచున్నారు.

## 1వ. అధ్యాయం.

## అర్జున విషాదయోగము

కురుపాండవోభయ సైన్యములు కురుక్షేత్ర మొహరమ్మున ఉభయ సైన్యముల మధ్యను కృష్ణుడు రథము నిలువగా, అర్జునుడుభయ సైన్యములను జూచి తనబంధువులనియు, వీరిని జంపుటకు మనసొప్పదనియు కులక్షయమై వర్ణ సాంకర్యాది దోషములు కలుగు ననియు నరక సంప్రాప్తమగుననియు యుద్ధము చేయననియు, అర్జునుడు కృష్ణునితో చెప్పి విషాద చిత్తముతో నుండెను



నరుడుభయ సైన్యముల గని
వరులుగారు వారు తనకు బంధులగు ననియున్
దురమున జంపిన కులనం
కర మగునను చింతగలిగెను కృష్ణా॥

## 2వ. అధ్యాయం.

## సాంఖ్యయోగము

సాంఖ్యయోగము అనగా అర్జునుడు మహాత్ములైన భీష్మాదులను, తక్కిన బంధువులను జంపి వారి రక్తసిక్తమగు రాజ్యమనుభవించుటకన్న భిక్షమెత్తుకొని జీవించుటే యుక్తమనెను. అందుకు భగవంతుడగు శ్రీకృష్ణుడిట్లు బోధించెను.

అర్జునా! దేహమస్థిరము. ఈ సర్వజీవాత్మలును నీవును నేనును అనాదినుండియు నుండియున్నవారమే. ఒకప్పుడైనను యుండకపోవము కాము ఈ దేహనాశనమునకు పండితుడు మోహమునొందడు ద్వంద్వములను సమముగ జూచును బాల్య యౌవన వార్ధకముల వలె ఆత్మకు మరియొక దేహము కలుగుచుండును పంచభూత పంచతన్మాత్రలవలన నింద్రియములకు శబ్దాది విషయ సంయోగముచే సుఖదుఃఖములు కలుగుచుండును. సర్వసాక్షియొక్కడే నాశము బొందనివాడు శాశ్వతుడు,

నైనం ఛిందంతిశస్త్రాణి – నైనం దహతి పావకః
నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః

పుట్టినవారు చచ్చుటకు సిద్ధమైయుండుట సహజ ధర్మము. శరీరములకు సృష్టి స్థితిలయములు కలవు అందరి యాత్మలు యొక్కటియైనను. కొందరు నొకరితో నొకరు

కనియు కొందరు వినియు మాటలాడియు నాశ్చర్యమును పొందుదురు. క్షత్రియుడు తన ధర్మములనిడిచిన యెడల శత్రువులు పరిహసింతురు. గాన నీవు రణము సేయుము. నేజెప్పిన సాంఖ్యమందు నీబుద్ధి నిలుపుము, అట్లయిన కర్మ బంధంబులు వదలును. యోగమనగా కర్మంబుల నీశ్వరార్పితము సేయుట – కర్మఫలములంగోరకుండుట – సత్వగుణము గలవాడైయుండి సత్కర్మములు ఈశ్వరార్పణము చేయుట ఆ కర్మఫలములపై వాంఛలేకుండుట. యిట్లు బుద్ధియోగము సాధించినయెడల వైష్ణవ పదవిని పొందుదువు. మోహమును వీడుము. నీ బుద్ధి సమాధియందు నిలుపుము. నిలిపిన యోగసంప్రాప్తి పొందుదువు, అనిన కృష్ణున కరునుడిట్లనియె

సమాధియందు బుద్ధి నిలిపెడు పండితుండెట్టివాడు కృష్ణా యనిన భగవంతుండిట్లనియె. కోరిక లేక బ్రహ్మమును గాంచిన ప్రాజ్ఞుడగును. ఇంద్రియములకువిషయేచ్ఛ లేకుండునట్లు చేయువాడు ప్రజ్ఞావంతుడని చెప్పవచ్చును. ఇంద్రియములబంధించినను ఆకలిగలవానికి ప్రసాదముపై కోరిక యుండునట్లు అభిలాష మానదు. బ్రహ్మపలోకమున కాంక్ష నివర్తించును. మనస్సు నింద్రియముల నియమించని యెడల దుష్ప్రవర్తన గల ఆ యింద్రియములే మనస్సునకు పట్టిలాగును. గాన యింద్రియంబుల బంధించి నాయందు మనస్సుంచవలెను. ఇట్లుంచినవాడే ప్రాజ్ఞుడు. విషయసుఖముల నింద్రియముల కొనిచ్చినవానికి సంగమము కలుగును. దీనివలన కోరిక యుత్పన్నమై కామ క్రోధమోహాదుద్విస్మృతిని బుద్ధిహీనులౌకదానివలన నొకటి కలిగి తాను నశించును. కావున మనోనిర్మలత్వము కలిగిన ప్రభుకటాక్షము పొందును. బుద్ధిచెడిన భావనచెడును,



భావనచెడినగాని శాంతికలుగదు. శాంతిలేక సౌఖ్యముండదు. కావున చిత్తము స్వాధీనము చేసుకొనవలెను. అజ్ఞానులు మేల్కొనియున్నప్పుడు ఇంద్రియనిగ్రహము గలవాడు నిద్రించును. వాడు నిద్రించునపుడు వీడు మేల్కొనియుండును కోరికలన్నియు ఏ జ్ఞానిని వికారమును బొందించ నేరకయుండునో ఆట్టివాడు చిత్తశాంతి గలవాడగును. వాడు ముక్తి బొందును.

## ౩వ. అధ్యాయం

# కర్మ యోగము

నిష్కామ కర్మముకన్న బుద్ధియే యెక్కుడైన యెడల యుద్ధకర్మమునందు నన్నేందుకు నియోగించుచుంటి వని యర్జునుడు శ్రీకృష్ణు నడుగగా కృష్ణుడిట్లనియె.

జ్ఞానయోగము కర్మయోగము రెండునిష్టలు కలవు. కర్మయోగమున మనశ్శుద్ధియై జ్ఞాననిష్టను పొందును ప్రకృతి గుణములవలన ప్రవర్తించు పురుషుడు క్షణకాలమైనను కర్మచేయకుండా యుండడు చేయుచునేయుండును, డాంబికాచారుడు కర్మేంద్రియంబుల బంధించి మనస్సుచేత విషయములదలంచునో వాడు వివేకము లేనివాడు, మనస్సుచేతను జ్ఞానేంద్రియముల మరల్చువాడు యోగియనబడును సుకర్మలుచేయుట మంచిది. బ్రహ్మయజ్ఞము చేయవలసినదనియు దానివలన దేవతలు సంతోషించి మీకు తృప్తి చేయుదురనియు వారలకీయక కుడిచినయెడల వారు దొంగ లనియు చెప్పెను, కర్మములు బ్రహ్మవల్లను, బ్రహ్మ యక్షరునివలనను సంభవించెను కాబట్టి బ్రహ్మసంతృప్తి చేనలరారువానికి కర్మలతో అవసరములేదు. సక్తుడుగాక కర్మను చేయవలెను, ఇట్టివాడు ముక్తి నొందును. కర్మచే

యని యెడల వర్ణసంకరమగును. ప్రకృతిగుణములైన సత్వరజస్తమములచేత చేయబడిన కర్మలకు తానేకర్తగా దలంచునట్టివాడు అజ్ఞాని, తత్వవేది, ఇంద్రియములు విషయములందు వర్తించునని తలంచు ప్రకృతికిబద్ధుడై కర్మలు చేయువానిని యోగి నిందింపడు.

బ్రహ్మభావుడవై యాశబాసి కర్మ
నాకు నర్పణజేసి జన్యంబుసలువు
మదియెనాపత మంటచే ననఘనీవు
కల్మషంబుల నొందవు కలతవీడి.

జ్ఞానియైనను పూర్వకర్మల ననుభవింపక తప్పదు. కామము, జ్ఞానము నావరించియున్నది. కామము మోహమును బుట్టించును. దేహేంద్రియ మనోబుద్ధి జీవములు ఒకదానికంటె యొకటి యెక్కువయనియే తలంచుము

## 4వ. అధ్యాయం

## జ్ఞానయోగము

ధర్మసంస్థాపనార్థము నే ననేక పర్యాయములు అవతరించి నేను ఈ యోగము రవికి, రవి మనువునకు మనువు ఇక్ష్వాకునకు పిమ్మట నిమికి యిట్లు పరంపరగా బోధింపబడినది. ఇప్పుడు నీకు చెప్పితిని. నన్నాశ్రయించువారనేకులు కలరు. సర్వజీవాత్మకుడనౌటచే సకల సురపూజలు నన్నుచేరును నేను మోక్షప్రదుడను. అహంకారరహితుడై యొనరించు కర్మములు బంధకారణములుకావు. అశుభములు పొందని కర్మలు ద్వాదశయజ్ఞములు సంశయాత్ముడై యున్న ఇహపరసౌఖ్యము లేదు కావున యుద్ధము సిద్ధమగుమని కృష్ణుడు చెప్పెను.

## 5వ. అధ్యాయం

## కర్మ సన్యాసయోగము

కర్మసన్యాసయోగము కర్మసన్యాసముకన్న కర్మానుష్ఠానమే మంచిది. రాగద్వేషములు లేనివాడు నిత్యసన్యాసి. కర్మసన్యాసము సాంఖ్యము. కర్మానుష్ఠానము యోగము ఈ రెండును మోక్షమునే యిచ్చును, మొదటిది చేయుట బాలాకష్టము కర్మానుష్ఠానపరుడు ఇంద్రియములతోనే పనిచేసినను. అవియే జేయుచున్నవి గాని బ్రహ్మస్వరూపుడగు నేను చేయలేదని తలచును. ఫలాసక్తి లేకుండా కర్మల నాచరించుట ,,పద్మపత్రమివాంభసా'' అన్నట్లే కర్మలు చిత్తశుద్ధికొరకు చేయుట కర్మలు ప్రకృతివలన కలుగుచున్నవి. జ్ఞానము అజ్ఞానముచే నావరింపబడి యున్నది. అందుచే పురుషుడు మోహపడుచున్నాడు.

విద్యావినయ సంపన్నే - బ్రాహ్మణేగవి హస్తినీ
శునీచైవ శ్వపాకేచ - పండితా సమదర్శినః

ఎవరిమనసు సర్వసమమై యుండునో వారు బ్రహ్మతో సమానులు. ఆ బ్రహ్మవేత్తలు సుఖదుఃఖములకు హర్షవ్యథల బొందరు. శాశ్వతమును జూచి శాశ్వతసంతోషము పొందుదురు. ఇంద్రియములవల్ల పొందు సుఖములకు ఆద్యంతములు కలవు. బ్రహ్మసుఖమునకు లేదు కామక్రోధములు సహించువాడు యోగి. సమదృష్టి కలిగి సంశయము విడిచి ఇంద్రియనిగ్రహము గలవాడు బ్రహ్మానందము పొందును.

6వ. అధ్యాయం.

## ఆత్మసంయమ యోగము

మేలు గీళ్ళు చేసేటిమనసు, అందరియందు సమముగ యుండువాడు యోగి. అట్టియోగి యేకాంతమున నుండి ధ్యానించును. మనసు పట్టినయెడల బుద్ధి పరబ్రహ్మమును తెలుసుకొనును. ఎవడు ఒకరియొక్క సుఖ దుఃఖము లు తనవిగా ఆలోచించునో వాడు నాకెక్కువ అని కృష్ణుడు చెప్పగావిని గాలివంటి మనసును కట్టుట అసాధ్యమని క్రీడియనెను అభ్యాస వైరాగ్యములచే మనసును కట్ట వచ్చును. యోగభంగ మయినయెడల స్వర్గసుఖమునొంది ఇంకొక జన్మమునందు తరించును. యోగి లైష్టికులందరి కన్న ఎక్కువవాడు

7వ. అధ్యాయం.

## విజ్ఞాన యోగము

పంచభూతములు మనోబుద్ధ్యహంకారములు ప్రకృతి యివి శుద్ధికానివి. ఇంకొకటి ప్రాణము ఇదియే సమస్త ప్రాణులకు కారణమైనది. నాకంటే వేరుకారణములేదు. మణులు సూత్రమునన్నున్న కరణి నాయందునున్న జగమంతయు మాయ.

ఓంకారబుద్ధి తేజోరసగంధబల శబ్దబీజకామకారణములు నేనే అయియున్నాను వాటికి నేను వశుడనుకాను. గుణత్రియ పదార్థములకన్యముగ నేయున్నాడను. నన్నాశ్రయించినవారు నా సంబంధమగు నా మాయను అతిక్రమింతురు. నరాధములు నన్నాశ్రయింపజాలరు, ఆపన్నులు



ధనాపేక్షులు నన్నాశ్రయింతురు. అందు జ్ఞాని నాకిష్టుడు. దేవతల నారాధించువారు కోరికల బడసి ఆదేవతలబొంది తిరిగి జన్మింతురు. నన్ను పొందినవారికి జన్మలేదు. యోగ మాయాసమావృతుడగు నన్ను తెలిసికొనజాలరు. స్థూలదేహము వచ్చుటతోడనే నా మాయవలన నన్నెరుగ జాలరు. నేను భూతభవిష్యద్వర్తమాన ప్రాణులనెరుగుదును. నేను ఆదిభూత - ఆదిదైవ - ఆదియజ్ఞములతో గూడి యుండును.

8వ. అధ్యాయం.

## అక్షర పరబ్రహ్మ యోగము

అక్షర పరబ్రహ్మ యోగము - జీవుడధ్యాత్ముడు. భూతకృత యజ్ఞములు కర్మములు మరణకాలమందు యే భావము స్మరించునో ఆ భావమునే పొందును నన్ననుసరించినయెడల నన్నేపొందును. బొమలమధ్య ప్రాణమును జేర్చి మరణమునొందువాడు బ్రహ్మమును పొందును. బ్రహ్మాదిలోకముల కేగువారలు మరలుదురు. నన్నుజూచినవారు మరలరు సదా మరువరాదు. ప్రళయాంతమున నా యవ్యక్త ప్రకృతియందున్న లోకులు తిరిగి వారికర్మననుసరించి జన్మింతురు. భక్తికి నేను వశుడను. ఉత్తరాయణ శుక్ల పక్ష దివసంబున చనిపోయినవాడు బ్రహ్మమును పొందును. దక్షిణాయన కృష్ణపక్షమున నిశియందు చచ్చిన బ్రహ్మవిదుడు తిరిగి జన్మించును.

9వ. అధ్యాయం.

## రాజవిద్యా రాజగుహ్యాక యోగము

విద్యారహస్యోత్తమ సుఖకరంబగు ఈశ్వరోపాసన సహితంబగు జ్ఞానముచెప్పెదను, అర్జునా! ఇట్టి ధర్మము

నమ్మనివారు సంసారమను మృత్యువునకు లోనగుదురు. నేనింద్రియములకందను భూతములు నాయందున్నవి. నేను వానికంటను. నే నిరహంకారుడను. భూతముల రక్షింతును. ఆకసమునందు వాయువువలె భూతములు నాయందుండును. కల్పాంతమునందు నా మాయయందణగియున్న జీవులను నేనే సృష్టింతును. అనగా నా మాయయందే సృష్టింతును. నాతత్వమెరుగక మూఢులు నన్నవమానింతురు. దురాశా జ్ఞాన మోహితులు రజస్తముల నాశ్రయించి నన్నెరుగరు. సాత్వికులు నన్నే సేవింతురు. దృఢభక్తి ప్రీతార్చనలచే కొందరు నన్ను సేవింతురు. ఎవని ఏ సత్కర్మలచే సేవించినను నాకవిజెందును. నేను కర్మఫలముల నిత్తును. ఈ జగమునకు జననీజనక శృతిప్రణవములు నేనే. సృష్టి స్థితి శుభాశుభఫలముల నొసగు బీజము నేనే. పత్రపుష్పఫల జలముల భక్తితో నన్నర్చించిన నేను ప్రీతితో నందుకొందును. విద్యాకర్మ జపతపదాన ధర్మాదుల నన్నర్పింపుము. అట్లుచేసిన ఫలముల విడిచినవాడవగుదువు. నాకందరు సమానులు. అందు నాయందు నా భక్తులను వారియందును నేనును వుందుము, దురాచారుడైనను యితరులను సేవించక నన్నొక్కని సేవించువాడుత్తముడు. వాడు నశించడు. నీచ స్త్రీ శూద్ర వైశ్యాదులు నన్ను సేవించి పవిత్రులగుదురు. బ్రహ్మక్షత్రియులగుటకు సందేహము లేదు, నన్నెవడు తెలుసుకొనునో వాడు ముక్తుడగును. జ్ఞ విజ్ఞాన శాంతి క్షమాసుఖదుఃఖభవ నాశ భయ ధైర్య తపో దాన కీర్త్యపకీర్తి హింసాదులు నా వల్లనే కలుగుచున్నవి. ఋషులు మనువులు నావలనను వారివలన ప్రజలును కలిగిరి.

శ్రీ కృష్ణః వందే జగద్గురువు నమో నమః

## 10వ. అధ్యాయం.

# విభూతి యోగము

ఈ లోకములు లోకేశులు నా విభూతియే. నేనే అంతటికి కారణమని ఎవడు తెలుసుకొని నాయందు మనస్సుంచి నన్నే ధ్యానించునో వాడు నాకు ప్రియుడు. నా విభూతుల కంతములేదు. సర్వాంతఃకరణములయందుండు పరమాత్మను నేను. విష్ణు రుద్ర బ్రహ్మేంద్ర సూర్యచంద్రాగ్ని మనోజ్ఞాన ధనదస్కంధ సింధు భృగు మేరుహిమాచల కపిలాశ్వస్థ వజ్రియమానంత వరుణ గరుడ ప్రహ్లాద సింహమకర గుహ కాలసామ ఓంకార కీర్తి శ్రీవాక్స్మృతి మేధాధృతిక్షమాదులు నారూపములే. బీజమును చరాచర ప్రపంచమును నేనే అని కృష్ణుడు చెప్పెను.

## 11వ. అధ్యాయం.

# విశ్వరూప సందర్శన యోగము

అర్జునుడు కృష్ణునితో అయ్యా! పరమార్థమగు ఆత్మానాత్మ విషయమును చెప్పితివి నీ రూపమును జూపుమనెను. సర్వలోకముల యందున్న దేవమనుష్యాది చరాచర ప్రపంచమును దివ్యదృష్టినిచ్చి జూపెను. అట్లు కృష్ణుండు జూపి తన ముఖకమలమందున్న దంష్ట్రాకరాళ మధ్యంబు లంజొచ్చుచున్న దుర్యోధనాది కౌరవ సమూహమునుం గూడ జూపెను. పార్థుడద్భుతమొంది ప్రార్థించెను. తిరిగి తన యెప్పటి రూపమును జూపెను. ఇది సంసారభయమును బోగొట్టి మోక్షమును ప్రసాదించును

## 12వ. అధ్యాయం.

# భక్తి యోగము

మనో నియమముగలవాడై నిత్యమయిన అక్షరపర బ్రహ్మమును ధ్యానించువారు నన్ను పొందుదురు. యోగాభ్యాసము - ధ్యానము - కర్మము - శరనుజొచ్చి కర్మఫలములు విడిచి మదర్పితముసేయుట శీతోష్ణసుఖదుఃఖముల నోర్చి నిందాస్తుతుల సమముగ జూచువాడు నన్నుజెందునని కృష్ణుడు చెప్పెను. చిత్తము స్థిరముగా యుంచలేవేని యోగాభ్యాసముసేయుము. అదిజేయలేనిచో నన్ను శరణుజొచ్చి, కర్మఫలములు విడిచిపెట్టుము, ఇందువలన ముక్తికలుగును.

## 13వ. అధ్యాయం.

# క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము

ప్రకృతి - పురుషుడు క్షేత్రము - క్షేత్రజ్ఞుడు జ్ఞానము యెట్టిదో చెప్పుమనగా దేహము - క్షేత్రము దీనిని తెలుసుకొనినవాడే క్షేత్రజ్ఞుడు. క్షేత్రజ్ఞుడనగా నేనే క్షేత్రమునకున్న వికారములు క్షేత్రమునకున్న ప్రభావము బ్రహ్మసూత్రపదములరీత్యాక్లుప్తముగా చెప్పెదను. పంచభూతములు అహంకారము - మహత్త్వము మూలప్రకృతి - కర్మేంద్రియ జ్ఞానేంద్రియములుమనస్సు- శబ్దాదివిషయములు- ఇవియును ఇచ్ఛద్వేషముసుఖముదుఃఖముదేహము చేతనము ధృతి ఇవి అన్నియు క్షేత్రమని చెప్పబడును. అహింస-భూషణదూషణాదులులేకుండుట శాంతము-ఆర్జవము-గురుభక్తి స్థిరత్వము అనహంకారము జన్మమృత్యువులకు సుఖదుఃఖములు లేకుండుట సంసారమందు మమత్వము లేకుండుట ఏకాంత



భక్తితో మోక్షమునుగోరుట యిది అంతయు జ్ఞానమనిచెప్పబడును. దీనికి వేరైనది అజ్ఞానము మరియు అదిలేనిది సత్తును అసత్తునుకానిది శిరో ముఖ - క్షి - కరహస్తపాదములు కలిగి సర్వత్ర ఆవరించుకొని గుణరహితమై వాటిని ప్రకాశింపచేయుచు, పాలించుచు భూతకోటిని లోపల పైని నిండియుండి చరాచరము అదియేయై సూక్ష్మమై పండితులకు చేరువయై పామరులకు దూరమై భూతములకభేద్యమై భూతముల బ్రోచును. అదియే నానారూపముల బుట్టునది. అదియే జ్ఞేయము. అదియే చంద్రసూర్యుల ప్రకాశింప జేయుచు అందరి హృదయములందున్నది. ఇది నా[illegible]డే తెలుసుకొని ముక్తినొందును ప్రకృతిపురుషులిద్దరును అది లేనివారలే. ఇంద్రియ కర్తృత్వాకారణము ప్రకృతి దుఖదుఃఖభోక్తృత్వ కారణము జీవుడు వీడె పరమాత్మ దేహమునకు భిన్నుడు. ఇట్లు ప్రకృతి పురుషుల సత్త్వమును తత్త్వమును బాగుగా గుర్తెరిగి అవినాశనుడగు ఆత్మను తెలుసుకొనువాడు ముక్తుడగును. ప్రకృతి ఈశ్వరశక్తి అదియే అన్నికర్మములకు ఆధారము. ఆత్మక్షేత్రముల ప్రకాశింప జేయుచున్నది. ఇట్లు బాసిల్లజేయు విలక్షణం బెరుగుటయే తత్వజ్ఞాన మనబడునని శ్రీకృష్ణుడర్జునున కుపదేశించెను.

## 14వ. అధ్యాయం.

# గుణత్రయ విభాగ యోగము

ప్రకృతియందు చిదాభాసునియందుండుటచే బ్రహ్మాది సర్వభూతోత్పత్తి యగుచున్నది. సత్వరజస్తమములు ప్రకృతిగుణములు. సత్వగుణసమయమున స్మృతినొం

బ్రహ్మాది దేవతలుగాను, రజోగుణ సమయమున పోయిన కర్మలోకమున మనుష్యులుగాను - తమోగుణ సమయమున చనిపోయిన తిర్యగాదులగుచును పుట్టుదురు. ఈ గుణములు ప్రకాశమును - ప్రకృతికర్మలను మోహమును పుట్టించును. సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వములు సమానముగ నెంచు గుణములే స్వకార్యములయందున్నని గాని వానితో నాకు సంబంధము లేదని వివేకబుద్ధితో నుండునో అట్టివాడు గుణాతీతుడగును. సత్వరజస్తమో గుణముల జయించు నాతడే బ్రహ్మైక్యము నొందగలడు

## 15వ. అధ్యాయం.

# పురుషోత్తమ ప్రాప్తి యోగము

సంసారమను అశ్వత్థము తొల్లి నాచే సృష్టింపబడెను గాలి వాసనను మోయుచు బోవునటుల జీవ మింద్రియాదులతో కూడిన మనసు యింకొక దేహమునకు బోవును సర్వతేజోరూపక గ్రహాదులు జఠరాగ్నియు నేనే. సర్వహృదయాంతర్వర్తినై జ్ఞానసృష్టిస్థితిలయముల జేయుచున్నాను క్షరుడనగా దేహము, అక్షరుడనగా కూటస్థుడు అనగా జీవుడు ఈ రెండింటిని మించినట్టి పరమాత్ముడను నేను. నేనందుకే పురుషోత్తముడనై వెలయుచుంటిని.

## 16వ. అధ్యాయం.

# దేవాసుర సంపద్విభాగ యోగము

దేహికి సద్గుణములు కలిగియున్నయెడల దేవాంశ సంభవుడు. దుర్గుణములుండిన అసురాంశ సంభవుడు. మొదటివాడు స్వర్గమునకు రెండవవాడు నరకమునకు బోవును.



అసురాంశజునకు ధనము కలిగిన గర్వించును. కామక్రోధ లోభమోహ గుణమును గలిగిన నీచయోనులలో పుట్టును జననమరణరూప సంసారికమునకు మూలహేతువులు. ఈ కారణముల గుణానుగుణ్యముల జేరనీయక నాయందే భక్తి కలిగించెడు యే వేదప్రమాణముల ననుసరించు అంశలకే బుద్ధి నంజేర్చి సకలపురుషార్థస్థాయి వీనినీవు చేరుకొనుము. అని కృష్ణస్వామి యర్జునున కుపదేశించెను.

## 17వ. అధ్యాయం.

# శ్రద్ధత్రయ విభాగ యోగము

సాత్విక రాజసతామస గుణములతో శ్రద్ధ మూడు విధములు మొదటి గుణముగలవారు దేవతలను, రాజస గుణములు గలవారు యక్షరాక్షసులను - తామసులు భూత ప్రేతములను పూజింతురు. ఈ ముగ్గురకును ఆహారము మూడువిధములు, ఆయురారోగ్యముల వృద్ధిసేయునవియు, షడ్రసములు ఎక్కువగాగలవియు, పాచివి యెంగిలివి యిష్టము. వీరు వరుసగా ఫలము గోరక కోరి డాంబికమునకు బ్రాహ్మణుల కన్నము పెట్టక మంత్రహీనములుగా యజ్ఞములు సేయుదురు. తపస్సుకూడా పై విధముననే దానముకూడా మీదివిధమున జరిగింపింతురు. ఓం తత్ సత్ అను మూడును వరుసగా యుపయోగింతురు.

## 18వ. అధ్యాయం.

# మోక్ష సన్న్యాస యోగము

సన్న్యాసమనగా బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థముల విడచి శిఖాయజ్ఞోపవీతముల విడిచియుండుట. త్యాగమన

కర్మఫలముల విడచుట. త్యాగము సత్వరజస్తమములని మూడువిధములు. తపో దాన యజ్ఞములు సత్వసంబంధ ఫలమున్ను కోరరాదు. కర్మముల మానుట తామసము తాను కర్తనుకానని ఎవనిబుద్ధి కర్మసంబంధము పొందియుండదో అట్టివాడు యేపని చేసినవాడుకాదు. జ్ఞానము, జ్ఞేయము అని కర్మ మూడువిధములు. సాధనకర్మయనియు కర్తయనియు కర్మసంగ్రహములు మూడు విధములు. భిన్నములుగా యున్నను జీవములన్నియు పరమాత్మయని తలంచుట సాత్త్విక జ్ఞానముకలవాడు. మమకారము గలిగియుండుట వలన జ్ఞాననిష్ఠుడై చతుర్విధ జ్ఞానయజ్ఞమును నాచరించియుండుట పరబ్రహ్మమును (ముక్తిని) పొందును.

సమాప్తము.

## పఠన ఫలితము

ఈ వచన గీతామృత సారమును భక్తితో ఎవరైన చదివినను, వినినను పూజాయోగ్యత గావించినను, కరుణాసంద నిలయుడు గోపాలకృష్ణుండు యిహమున నాయురారోగ్యైశ్వర్యంబుల నొసంగుచూ, పరమున మోక్షము తప్పక నిచ్చును.

## గద్యము.

ఇయ్యది శ్రీ రామనృసింహచరణారవింద సంసేవితుండును, నిరంతర శ్రీ హనుమన్నామ స్మరణాలాలావుండు - శ్రీ కౌండిల్య సగోత్రోద్భవుండు బలివాడ ఇంద్రమోహనరావాహ్వయునిచే - శ్రీ వేదవ్యాసవిరచిత మహాభగవద్గీతాగ్రంధమ్మున అష్టాదశాధ్యాయ సారమును వచనరచన సర్వంసమాప్తము

[illegible]

— 1 —

1) [illegible]

[illegible]

2) [illegible]

3) [illegible]

---


శ్రీ సుదర్శన్ పవర్ ప్రింటర్సు,

ఫోన్ నెం. 91

ఆమదాలవలస. — శ్రీకాకుళం జిల్లా.


---

Madhu

Phone 33582